శ్మశానంలో బూడిదలా వుంది వెన్నెల—

సగం మానిన గాయంలా అసహ్యంగా వున్నాడు కృష్ణపక్షపుచంద్రుడు.

గాలికోసం రూంముందు మడత మంచం వేసుకుని పడుకున్న నాకు ప్రకృతంతా చాలా అసహ్యంగా, నెగిటివ్‌గా, వికృతంగా అనిపిస్తోంది. పక్కనేవున్న మురికి వాడనుంచి దుర్గంధం తెరలు తెరలుగా నా అసహ్యాన్ని రెట్టింపు చేస్తూ వీస్తోంది. ఎదురుగావున్న చిల్లరకొట్టు సుశీలమ్మ తన బండగొంతుతో ఎవర్నో బూతులు తిడుతోంది.

పాడుతున్న 'చిత్ర'గొంతు వినిపిస్తోంది.

"ఏంది పంతులూ... అప్పుడే పడుకున్నావ్! నిద్దొస్తందా?"

చిల్లరకొట్టు సుశీలమ్మగొంతు వినిపించి ఉలిక్కిపడి పక్కకు చూశాను. కొట్టు తాళాలు బొడ్లో దాచేస్తూ నన్ను చూసి నవ్వుతోంది. జవాబుగా నవ్వాను.

పేరుకు పూర్తి వ్యతిరేకంగా వుండే సుశీలమ్మలో వున్న గొప్పతనం... ఆమె పర్సనాల్టీ. వయస్సు ఎంతో ఎవరికీ తెలీదు. నల్లటి పొడవాటి జుట్టును కొప్పేసి, ఏ సీజన్లో దొరికే పూలు ఆ సీజన్లో క్రమంతప్పకుండా పెట్టుకుంటూ—

నిత్యతాంబూల సేవనంతో ఎరుపెక్కిన పెదాలు— నున్నని బుగ్గలు—

కొంచెం లావనిపించినా ఆ లావును కప్పిపుస్తూ తీర్చిదిద్దినట్లున్న ఒంపులూ— చాలా మంది మగాళ్ళు కోరుకునే అందం(?) సుశీలమ్మలో వుందనిపిస్తుంది.

# మరీచికలు

## చల్లా సుబ్రహ్మణ్యం

ఇదివరకు ఆ కంఠస్వరం—బూతులు నాకు చాలా ఎబ్బెట్టుగా అనిపించేవి. ఇప్పుడెందుకో బాలమురళి గాత్రంలా— రవిశంకర్ సితార్‌లా— ఎంతో మనోహరంగా— అందంగా ఆస్వాదిస్తున్నాను

మంచంలాగిన చప్పుడు వినిపించి పక్కకు చూశాను.

పక్కింటి హెడ్మాస్టర్‌గారమ్మాయి నన్ను ఓరగా చూస్తూ మంచం వేస్తోంది. పాతికేళ్ళు పైబడ్డ కూతురిచేత ఓణీలు వేయిస్తుంది హెడ్మాస్టర్‌గారి భార్య.

ఓణీలైనా— చీరలైనా— మరేదైనా వయస్సు ఉధృతాన్ని దాచలేవన్న నిజం ఆ అమ్మాయిని చూసినప్పుడల్లా నాకు గుర్తొస్తుంది.

దూరంగా ఎక్కడో బూతుపాటను రెచ్చిపోయి

నాన్న చనిపోయినప్పుడు మా వూరెళ్ళి ఓ పదిరోజులుండి వచ్చాను. విస్కీ మత్తు కొన్ని గంటలుటుందేమో— బాగా తాగితే ఓ రాత్రి— కానీ ప్రేమ మత్తుకు కొలమానం ఓ అనుభవం—

"అన్నం తిన్నావా?"

మంచం పక్కనే నేలమీద కూర్చుంటూ అడిగింది.

ఇదివరకు ఆమె ప్రెజెన్స్ భరించడం నాకు సాధ్యమయ్యేదికాదు—

చూసేవాళ్ళు ఏమైనా అనుకుంటారేమోనన్న మిడిల్‌క్లాస్ ఎథిక్స్ ఇబ్బంది పెట్టేవి.

ఈరోజు అలాంటి ఫీలింగ్స్ ఏమీ లేకపోగా— కిందకాకుండా మంచం మీద కూర్చుంటే బాగుండేదనిపిస్తోంది.

హెడ్మాస్టర్‌గారమ్మాయి విసురుగా గాజులు చప్పుడు చేసుకుంటూ లోపలికెళ్ళిపోయింది.

ఈ ఆడవాళ్ళను చూస్తుంటే... నాలో గొప్ప జాలి—కోపం రెండూ ఒకేసారి కలిగి ఏదెక్కువో తేల్చుకోలేకపోతుంటాను.

'ఆడతనం' అన్న క్వాలిఫికేషన్‌తో మగపురుగును ఎన్ని విధాల ఎక్స్‌ప్లాయిట్ చెయ్యాలో వారికి తెలిసినన్ని పద్ధతులు సృష్టిలో మరే ప్రాణికీ తెలీవనిపిస్తుంది.

పకాలున నవ్వింది సుశీలమ్మ.

"ఎందుకు నవ్వుతావ్?" అడిగాన్నేను.

"నువ్వు నన్ను ఉంచుకున్నావనుకుందేమో— పంతులుగారమ్మాయి కోపం వచ్చి ఎళ్ళిపోయింది" అంది.

నేను చాలా హాయిగానవ్వాను.

"జీతం తీసుకున్నావా?" గొంతు తగ్గించి అడిగింది సుశీలమ్మ.

"తీసుకున్నాను..." అన్నాను ఆశ్చర్యంగా ఆమె నుచూస్తూ.

తమలపాకులు బుగ్గన బిగించి రవ్వంత నాముఖం మీదకు వంగి అందామె.

"మాడు పంతులూ... వయసుపోతే తిరిగిరాదు — పెళ్ళీపెడాకులూ లేనోడివి— నిన్ను సూత్తంటే జాలేస్తుంది..."

ఆమె ఉపోద్ఘాతం దేన్ని గురించో నాకు అర్థంకాలేదు.

"అందుకే నేను ముందెళ్తాను. ఓ పది నిముషాలాగి మా ఇంటికి రా! ఈరోజే రాజమండ్రి నుంచి ఫస్ట్‌క్లాసైన సిలకొచ్చింది— సదూకున్నదే— నీకు బాగా నచ్చుద్ది— ఏవంటావ్?" అంది.


సుశీలమ్మ చిల్లరకొట్టే కాకుండా ఇంట్లో ఇలాంటి వ్యవహారాలు కూడా నడుపుతుందని తెలిసినా— డైరెక్ట్‌గా నన్నిలా ఎటాక్ చేస్తుందని మాత్రం ఊహించలేదు.

"ఏం భయంలేదు... ఇనస్పెక్టరుబాబుకి మామూలు గూడ ఇచ్చేశా— నీకు తెల్దేమో...పెద్ద పెద్ద ఆఫీసర్లు నాకాడకొత్తంటారు తెలుసా?"

నా సంశయాన్ని మరోలా అర్థంచేసుకున్న సుశీలమ్మ అంది.

"నాకలాటివి ఇష్టంవుండదు" అన్నాన్నేను నవ్వుతూ—

"అదేంటి— మగాడివి కావా?" కోపంగా అంది.



"అది కాదు సుశీలమ్మా... ఇలా దొంగచాటు వ్యవహారాలు నచ్చవునాకు" అన్నాను.

"ఇందులో దొంగసాటేంది పంతులూ... అంతా పల్లిక్కే! ఇంకేం ఆలోసించమాక— నేవెల్తన్నా... ఎవుర్నీ రానీయను... నువ్ తొరగా వొచ్చెయ్" అంటూ లేవబోయింది.

"వద్దులే ఇంకోసారి చూద్దాం" అన్నాన్నేను.

"బాగుంది సంబడం..." చిరాగ్గా అంటూ వెళ్ళిపోయింది.

నవ్వుకున్నాన్నేను—

ఆడది—

రాజమండ్రి అమ్మాయైనా...

హెడ్మాస్టర్‌గారి కూతురైనా..

సుశీలమ్మయినా...

ఉషారాణైనా...

నా ఆలోచనలు ఆగిపోయాయి. 'ఉషారాణి'— ఎవర్ని మర్చిపోవాలని ఇలా అజ్ఞాతవాసం చేస్తున్నానో — ఆమె ప్రతిరోజూ గుర్తొచ్చి నన్నిలా హింసిస్తుందని ఊహించలేదు.

నవ్వుకున్నాను—

నిజానికా రోజుల్లో ఆమె నాకు ఉషారాణికాదు 'నిషారాణి'!

ఆ కళ్ళలోకి చూస్తూ— ఆమె సాన్నిధ్యంలో యుగాలు గడపొచ్చనే పిచ్చినమ్మకం వుండేది.

హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న రోజుల్లో... నా రూం పక్కనే వుండేది ఉషారాణి.

వాళ్ళ నాన్న చీఫ్ ఇంజనీర్— రోజుకో కొత్త చీరెలో కనిపించే ఉషారాణి మీద నేనేమీ ఆశలు పెంచుకోలేదు.

వాళ్ళ అంతస్తు వేరు— నా అంతస్తు... అంతస్తేవిటి? అసలు నాస్థాయి వేరు— కాకపోతే— ఉషారాణి తరచుగా నా రూంకొచ్చి పుస్తకాలు, మేగజైన్స్ తీసుకెళ్తుండేది. నేను ఆమెకు చాలా గౌరవం ఇచ్చేవాణ్ణి. ఎంతైనా చీఫ్ ఇంజనీర్‌గారి ముద్దులకూతురుగదా!

ఓ నెలరోజుల తర్వాత నా దగ్గర తీసుకెళ్ళిన 'అమృతం కురిసిన రాత్రి' తిరిగిచ్చేటప్పుడు— అందులో ఆమె రాసిన ప్రేమలేఖ చూసి భయంతో వణికిపోయాను. ఇలాంటి ప్రమాదాన్ని నేనూహించలేదు. 'ప్రేమ' అనే రెండక్షరాల్ని ఆమెతో పంచుకోవడం అనేది కలలో కూడా ఊహించే ధైర్యం చెయ్యలేను నేను.

మర్నాడు పుస్తకంకోసం వచ్చినప్పుడు 'ఉత్తరం చదివావా?' అనడిగితే చదివానన్నాను.

నిజానికి నేనంత అందంగా వుంటానని... నాలో అన్ని గొప్ప టాలెంట్స్ వున్నాయని... అప్పటివరకూ తెలీదు నాకు. అరగంటసేపు నా గొప్పదనాన్నీ— అందాన్నీ పొగిడి నన్ను తప్పవేరేవాణ్ణి చేసుకునే ఉద్దేశ్యంలేదని ఖచ్చితంగా చెప్పి వెళ్ళిపోయింది.

ఆ రాత్రే రూం ఖాళీచేసి వెళ్ళిపోవాలనుకున్నాను.

బట్...

ఆడదాని చేతిలో మగాడు కీలుబొమ్మ అనే సత్యం మరోసారి రుజువైంది.

రూం ఖాళీచెయ్యలేకపోయాను.

అప్పట్నుంచి ప్రారంభమైంది మా ప్రేమ ప్రహసనం.

రోజూ ఆఫీస్‌కొచ్చేది ఉషారాణి.

ఇద్దరం కలిసి హోటల్స్... సినిమాలు... ఓహ్... ఉషారాణి నిషాలో అమ్మానాన్నలు చూసిన సంబంధం కాదన్నాను. నిజానికి నా పెళ్ళిమీద బెంగతోనే నాన్న చనిపోయాడని ఇప్పటికీ మా వూళ్ళో చాలామంది అనుకుంటారు.

నాన్న చనిపోయినప్పుడు మా వూరెళ్ళి ఓ పదిరోజులుండి వచ్చాను. విస్కీ మత్తు కొన్ని గంటలుంటుందేమో— బాగా తాగితే ఓ రాత్రి — కానీ ప్రేమ మత్తుకు కొలమానం ఓ అనుభవం— చాలా ఆలస్యంగా తెలుసుకున్నానా నగ్నసత్యాన్ని. హైదరాబాద్ వచ్చి రూం తాళం తీస్తుండగా అప్పుడు గమనించాను. ఇంజనీర్‌గారి ఇల్లు తాళం వేసుంది. నాకర్థం కాలేదు. తలుపులు తీసి లోపలికెళ్ళాను. నా కాళ్ళకు తగిలిందో ఉత్తరం. సూట్‌కేస్ కింద పెట్టి కుర్చీలో కూలబడి కవర్ చించాను. నా మనసేదో కీడును శంకిస్తోంది.

"భానూ...

నన్ను క్షమించు—

నువ్వెప్పుడూ అనేవాడివి— నీ స్థాయివేరు... మా అంతస్తు వేరు అని. నేనెప్పుడూ ఆ సంగతి సీరియస్‌గా ఆలోచించలేదు. అమెరికాలో గ్రీన్‌కార్డ్ హోల్డరైన బావ హఠాత్తుగా వచ్చి నన్ను చేసుకుంటాను అంటాడని నేనెప్పుడూ అనుకోలేదు.

మనసులో ఒకటి పెట్టుకుని పైకి ఒకటి చెప్పడం అంటే నాకెంత అసహ్యమో నీకు తెలుసు.

బావ బలవంతం మీదో, అమ్మానాన్నల సంతోషం కోసమో ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను అనుకోకు. ప్రైవేట్ కంపెనీలో గుమాస్తా ఉద్యోగం చేసే నీకన్నా అమెరికా బావ నాకెంతో నచ్చాడు.

బావ కోరికమీద అమెరికాలోనే పెళ్ళిచేసుకోబోతున్నాం.



అదికాదండి

'పుట్టబోయేది ఆడపిల్ల అని తెల్సుకుని మరీ అబార్షన్ చేయించుకుంటున్నావా?''

"కాదండి. నాకింకా పెళ్ళే కాలేదు... అందుకని..."

—సాయిగంగాధర్ చామర్తి (విజయవాడ)

చూడు భానూ— ప్రేమ అనేది ఓ వయసులో మనిషికి కలిగే సహజ పరిణామం.

మగాడికి ఓ వయసులో మీసాలు రావడం— గొంతు మారడం ఎంత సహజమో, ఆడపిల్లకి వయసురావడం ఎంత సహజాతి సహజమో— అలాగే ప్రేమ వగైరాలు కూడా ఓ దశలో సజీవ పరిణామాలు అని మనిషిని మభ్యపెట్టే మరీచికలు.

గతాన్ని తలుచుకుని దేవదాసువు కాకూడదని కోరుకుంటూ—

నీ

ఉషారాణి"

ఓ వారంరోజుల్లో హైదరాబాద్‌నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని ఇక్కడికొచ్చేశాను. ఇప్పుడు నాకు చాలా హాయిగా వుంది. (అనుకుంటున్నాను)

ఉషారాణి జ్ఞాపకాలు నన్ను అస్సలు బాధించడంలేదు. (ఆత్మవంచన)

విస్కీ—సిగరెట్లతో— కాలం చాలా థ్రిల్లింగ్‌గా గడిచిపోతోంది (రాజీ)

* * *

రాత్రి ఎనిమిది గంటలు—

సిగరెట్ తాగుతూ నడుస్తున్నాను.

కడుపులో విస్కీ కూడా పనిని ఆపలేకపోతోంది

హైదరాబాద్‌లా వాహనాల రణగొణధ్వనులు లేవు. యంత్రాల్లా పరుగెత్తాల్సిన ఖర్మ అంతకన్నాలేదు. లిప్‌స్టిక్ మెరుపులతో కత్తిరించిన జుట్టుతో— కాయితపు పూలాంటి ఆడవాళ్ళు అస్సలు కనిపించరు. ఎంతో ప్రశాంతంగా అనిపిస్తోంది నాకీవూరు.

సిగరెట్ విసిరేసి వీధి మలుపు తిరుగుతుండగా అప్పుడు వినిపించింది.

"పంతులూ..."

ఉలిక్కిపడ్డాను. సందేహంలేదు... అది సుశీలమ్మ కంఠమే.

అప్రయత్నంగా తలెత్తి చూశాను.

పెంకుటింటి వసారాలో నిల్చుని రమ్మని చేత్తో సైగ చేస్తోంది.

మరో సిగరెట్ వెలిగించుకుని వెళ్ళాను.


"దా... కూర్చో... ఏందిరోజు ఇంత ఆలస్యమై



### తడాఖా

మూడువందల సినిమాల్లో ఓ వంద సినిమాలు ఫెయిలైనంతమాత్రాన ప్రేక్షకుల దృష్టిలో నా గత చరిత్ర చెరిగిపోదు. సక్సెస్ రోజుల్లో 'సూపర్‌స్టార్'కాని రోజుల్లో లేదు అనేది రాంగ్! ప్రేక్షకులు ఒక ముద్ర వేసారు కాబట్టే అది జీవితాంతం అలాగే వుండిపోతుంది — అంటున్నారు కృష్ణ.

—ఉమాహరి





అవకాశం

"నేను పుస్తకమైతే ఎంత బావుండేదండీ! ఎప్పుడూ మీ గుండెల పైనే వుండేదాన్ని..." అంది భార్య

"నువ్వా కాలండర్‌వైతే ఎంత బావుండ్ను. ప్రతి సంవత్సరం మార్చేసేవాడ్ని కదా—"

"???"

—షేక్ అబ్దుల్ హాకీం జాని
(తెనాలి)

ందే?" అడిగింది నవ్వుతూ. జవాబుగా నేనూ నవ్వాను.

లోపల్నుంచి అగరొత్తుల సువాసన— మల్లెపూల పరిమళం నన్ను థ్రిల్ చేస్తున్నాయి.

"చిలకలూరిపేటనుంచి వచ్చింది. ఫ్రెష్... ఫామ్లీ లైఫు... అసలా సిలకను సూడగానే నువ్వేగు ర్తొచ్చావ్... ఎల్తావా?" గొంతు తగ్గించి అంది.

"ఎంత?"

సుశీలమ్మ కళ్ళలో కాంతిని గమనించాను.

"సెతుర్లాడమాక పంతులూ నీకాడ రేటేంది? పిల్ల నచ్చితే నీ ఇష్టమొచ్చినంత ఇయ్యి... ఎల్లు"

నా బుగ్గ మెలిపెట్టి నవ్వుతూ అంది సుశీలమ్మ.

అయిదు నిముషాల్లో ఆ తలుపు ముందు నిల్చున్నాను. నేనెందుకిలా అయిపోతున్నానో నాకే తెలీదు.

తలుపునెట్టాను.

తెల్లచీర... మల్లెపూలు... నల్లజాకెట్... జాకెట్‌కీ చీరకీ మధ్య మెరుస్తున్న తెల్లటి శరీరం... నడుం మీద సన్నటి ముడత— మంచం మీద అటువేపు తిరిగి కూర్చుందామె.

తలుపు బోల్ట్ వేస్తుండగా చూసిందామె.

ఉషారాణి!!!

నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. అసలది కలా... నిజమా... అర్థంకాలేదు.

"ను...వ్వా...?"

హీన స్వరంతో అంటున్న ఆమె... అది కలకాదు... నేను పొరబడలేదని అర్థమైంది.

ఛివాలున వెనక్కి తిరిగి తలుపు తీసుకుని బయటికొచ్చాను.

"ఏంది పంతులూ... "షాక్‌తో నన్ను చూస్తూ అంది సుశీలమ్మ.

నేను మాట్లాడలేదు. వంద రూపాయల నోటు ఆమె మీదకు విసిరి వీధిలోకొచ్చాను.

సిగరెట్ వెలిగించుకున్నప్పుడు అర్థమైంది నాకు — నేను సుశీలమ్మ పిలవగానే ఎందుకు వెళ్ళానో—

'ఒళ్ళమ్ముకునే ఆడది— మానసిక వ్యభిచారం చెయ్యని పతివ్రత' అని నా ఉద్దేశ్యం.

జీవితంలో కనీసం ఒక్కసారైనా అలాంటి పతివ్రతతో పవిత్రంగా గడపాలనుకున్నాను.

హార్డ్ లక్!!

ఈ చిన్నకోరికను కూడా ఉషారాణి దెబ్బతీసింది

రూంకొచ్చి మరో పెగ్ తాగుతుండగా మనసు అట్టడుగు పొరల మధ్య చిన్న కదలిక!

అసలు అమెరికాలో వుండాల్సిన ఉషారాణి చిలకలూరిపేటనుంచి సుశీలమ్మ కంపెనీకెలా వచ్చింది...?

తల విదిల్చి విస్కీ మొత్తం ఖాళీచేసి గ్లాసు కిందపెట్టాను.

వద్దు... ఇప్పటివరకూ ఉషారాణిని గురించి ఆలోచిస్తూ వ్యర్థంచేసుకున్న జీవితం చాలు!

తిరిగి వ్యర్థమైన ఆమె జీవితాన్ని గూర్చి ఆలోచిస్తూ మిగిలిన జీవితాన్ని వ్యర్థం చేసుకోదల్చుకోలేదు నేను!

అవును మరి!

ప్రేమ— సెంటిమెంటూ వగైరాలన్నీ సజీవ పరిణామాలుగా మనిషిని మోసంచేసే మరీచికలు కావా...?

మరో పెగ్ తాగుతున్నప్పుడు—

ప్రామిస్—

నిజంగా చాలా హాయిగా... ఆనందంగా వుంది నాకు. *


**CORRESPONDENCE DIPLOMA/P.G. DIPLOMA COURSES**

| "For Graduates" | "For SSLC'S" |
|---|---|
| Business Administration | Business |
| Personnel & Ind. Relations | Sales |
| Marketing | Marketing |
| Labour | Hotel |
| Production | Banking |
| Materials | Accountancy |
| Hospital Administration | Small Industry Management |
| Public Relations | French |
| Taxation Law | Sanskrit |

Duration : Six Months

For 'Free Prospectus'
write to :

Program Officer,
**Indiana Academy of Management Sciences,**
Post Box No.1108,
4 A, Bhashyakarlu Road
Coimbatore - 641 002,
Tamil Nadu



**తెల్లమచ్చలు**

భారతదేశము యొక్క ప్రతి భాగమునుండి వేలకొలది రోగులు మా చికిత్స వలన బాగుపడ్డారు. ఎంతో కష్టపడి, ఎన్నో యేళ్ళు పరిశోధన చేసిన తరువాత మా చికిత్సా విధానము ఫలవంతమైనది. మా చికిత్స ఎంత బలవంతమైనదంటే, చికిత్స చేసిన 15 గంటల లోపు తెల్లమచ్చలు మారడము ప్రారంభమవుతాయి. అటుపై 21 రోజుల లోపు అంతర్గతంగా నయం అవుతాయి. ఈ చికిత్స గ్యారంటీ. మా దగ్గర మీరు 7 రోజుల మందు ఉచితంగా పొందవచ్చును. మీరు మరోచోట చికిత్స చేయించుకొని, కాని ఫలితాలు దక్కకపోవుటచే నిరాశచెందిన పక్షంలో దయచేసి మా మందులు వాడండి. రోగి తప్పక వారి వయస్సు, స్థలము మరియు ఎంత కాలమునుండి ఈ రోగమున్నదో స్పష్టంగా ఉత్తరములో రాయాలి.

**RANI AYURVED (HAW 7)**
**P.O. KATRI SARAI (GAYA)**

**జుట్టు తెల్లబడుట మరియు రాలుటకు చికిత్స**

డైని విసిరి పారేయండి మరియు ఎన్నో సంవత్సరాలు కష్టపడి పరిశోధించి మా టీమ్ తయారుచేసిన విజయవంతమైన ఫార్ములా గల మా ఆయుర్వేద చికిత్స ప్రారంభించండి.

మా చికిత్స అకాలములో వెంట్రుకలు తెల్లబడుట మరియు రాలిపోవుట అరికట్టును. బట్టతలని నియంత్రిస్తుంది. ఇది క్రొత్త వెంట్రుకలు పెరుగుటకు తోడ్పడును. అంతేకాక ఇది మీ మెదడ్ని పదునుపెట్టి మరియు కంటిచూపుని వృద్ధి చేస్తుంది. ఈ చికిత్స మీ మెదడ్ని ఎల్లవేళలా తాజాగా వుంచుతుంది. మీ జుట్టు మెత్తగా, ఒత్తుగా మరియు మిలమిలా మెరిసేటట్లు కూడా చేస్తుంది. కనుక స్త్రీ, పురుషులారా మా ఘనమైన చికిత్స పొంది, గొప్ప ఫలితాలు పొందండి. ఒక సీసా ధర రూ.25/– మరియు మూడు సీసాలు రూ.70/–లు.

**RANI AYURVED (HAT 7)**
**P.O. KATRI SARAI (GAYA)**